



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఎఐకెఎస్ సమావేశాలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డిసెంబర్ 15, 16, 17 తేదీలలో ఎఐకెఎస్‌జాతీయ కౌన్సిల్ సమావేశాలను,భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. శుక్రవారం సిఐటియు కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశము కెకె. భవన్‌లో నిర్వహించిన ఈసమావేశానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మన కర్నూలులో నిర్వహించే సభల వలన వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కర్నూలు జిల్లాను చాలా నిర్లక్ష్యానికి గురి చేస్తూ నిధులు కేటాయించకుండా ప్రాజెక్టులు నిర్మించలేదన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా జిల్లాను కరువు జిల్లాగా మార్చిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రైతులు, రైతు కూలీలు పనులు లేక వలసలువెళుతుంటే ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రుణాలు మాఫీ చేయాలని, మార్కెట్ వ్యవస్థను పటిష్ట పరచాలని, దళారీ వ్యవస్థను రద్దు చేయాలని జరుగుతున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయడంలో కార్మిక వర్గం ముందు పీఠిన నిలబడి నడిపించాలన్నారు. మొద్దు నిద్ర పోతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నిద్రలేపడంకోసం మరో పోరాటానికి సిద్ధమవడానికి కర్నూలు నగరంలో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు, భారీ బహిరంగ సభ ఈనెల 15, 16, 17న నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశ నలుమూలల నుంచి విచ్చేయుచున్న రైతు పోరాట యోధులకు ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఈ సభల విజయవంతం కోసం కార్మిక వర్గం విరివిగా విరాళాలు ఇచ్చి, ఈ 15న మధ్యాహ్నం3 గంటలకు కొత్త బస్టాండ్ సుందరయ్య జంక్షన్ నుండి జరిగే భారీ ప్రదర్శన, పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగేబహిరంగసభను విజయవంతానికి కార్మికులు, కర్షకులు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలన్నారు. బిల్డింగ్ వర్కర్స్ నగర అధ్యక్షులు కె.సుధాకరప్ప, జి.ఏసు, మార్కెట్ యార్డ్ యూనియన్‌అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, వేర్‌హౌస్ హమాలి యూనియన్ అధ్యక్షులు విజయుడు, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, నగర అధ్యక్షులు హుస్సేన్ వలి పాల్గొన్నారు.



సెన్సార్ వాతలు

- తెరచాటున ఇవిసిఆర్ సిస్టం అమలు
- కూడళ్లలో సెన్సార్ సిసి కెమెరాల నిఘా
- వాహనదారులపై రవాణా శాఖ జరిమానాల మోత
- అవగాహన కల్పించకుండానే అమలు

వాహనదారులపై కర్నూలు నగరంలో రవాణా శాఖ సెన్సార్ కెమెరాలతో జరిమానాలను విధిస్తూ వాతలు పెడుతోంది. ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు, సాధారణ పోలీసుల జరిమానాలతో విసిగి వేసారిన వాహనదారులకు ఇవి చాలవన్నట్లు ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇవిసిఆర్ సిస్టం (ఈ-చలాన్ విధానం) తెరచాటున అమలవుతోంది. ఈ జరిమానాలు వాహనదారులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మూడు నెలల నుంచి అమలవుతున్నా వాహనదారులకు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో జరిమానాలు చాపకింద నీరులా సందేశాలు వారి సెల్ ఫోన్లల్లో వచ్చి చేరుతున్నాయి. ఈ జరిమానాల పట్ల వాహనదారుల నుంచి సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి...

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

కర్నూలు నగరంలో ఇప్పటి వరకు సాధారణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆపి వాహనదారులపై జరిమానాలను విధిస్తున్నారు. ఇప్పటికే జరిమానాలతో వాహనదారులు విసిగి వేసారుతున్న పరిస్థితి తెలిసిందే. కాగా దీనికి అదనంగా ప్రభుత్వం నగరంలో మూడు నెలల క్రితమే ఇవిసిఆర్ సిస్టం(ఈ-చలాన్) విధానాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా వివిధ కూడళ్లలో సెన్సార్ సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై జరిమానాలను విధించే కొత్త ప్రక్రియకు తెరలేపింది. ఈనేపథ్యంలో ఉన్న జరిమానాలనే చెల్లించుకోలేక పోతున్న వారికి ఈ విధానం గోరుచుట్టుపై రోకటి పోటులా మారింది. ట్రాఫిక్ నియంత్రణ కోసం కొత్త విధానాన్ని ఏర్పాటు చేయడాన్ని ఎవరైనా ఆహ్వానించాల్సిన విషయమే. కానీ ట్రాఫిక్ కూడళ్లలో ఈ సెన్సార్ సిసి కెమెరాల ను ఏర్పాటు చేసినట్లు వాహన దారులకు తెలియడం లేదు. తద్వారా యథావిధిగా వాహనదారులు సిగ్నల్స్‌ను జంప్ అవుతూ వెళుతున్నారు. దీంతో వారికి జరిమానాల బెడద తప్పడం లేదు. ప్రతి సిగ్నల్ జంపింగ్ సందర్భంగా రూ.300 వరకు జరిమానాలు పడుతున్నాయి. విషయం తెలియకపోవడం వల్ల వాహనదారుడు పదే పదే ఆ తప్పును చేస్తుండడం వల్ల వేల రూపాయల జరిమానాను వాహనదారుడు చెల్లించుకోవాల్సి వస్తోంది. కెమెరాల ఏర్పాటు మంచిదే అయినా ఏర్పాటు చేసిన విషయంపై సదరు శాఖా అధికారులు ప్రజల్లో అవగాహనను కల్పించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇటీవల చాలా మంది ఆటోడ్రైవర్లు, సామాన్యులు కూలీ పనులు చేసుకుని జీవించే వారు చేసిన కష్టం అంతా ఈ రకమైన జరిమానాలను చెల్లించుకు నేందుకే సరి పోతోందని, జీవనం సాగించే దెలా అన్న ఆవేదన ను సామాన్యులు వెలి బుచ్చు తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు సెన్సార్ కెమెరాల జరిమానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల తప్పులు చోటు చేసుకోకుండా జరిమానాల బారినుండి బయట పడేందుకు అవకాశం ఉంటుంది.

అవగాహన పెంపొందించడానికి కృషి

మూడునెళ్ల క్రితమే ఇవిఆర్ సిస్టం ద్వారా జరిమానాలను విధించే విధానాన్ని నగరంలో ప్రారంభించాం. ఇప్పటికే ఈ విధానంపై పలు సార్లు అవగాహన వాహనదార్లకు కల్పించాం. దీనివల్ల ట్రాఫిక్‌ను, ప్రమాదాలను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. అవగాహన పెంపొందించడానికి మరింత కృషి చేస్తాం.

- శ్రీధర్, డిటిసి, కర్నూలు.

సామాన్యులు బతికేదెలా?



రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సెన్సార్ సిసి కెమెరాల ద్వారా జరిమానాలు విధిస్తున్నారు. సామాన్య ప్రజలు, వాహనదారులు జీవించాలా? లేక వీటిని కట్టుకోవాలా? అన్న ఆవేదనలో ఉన్నారు. జరిమానాలతో పేదల బతుకులను చిద్రం చేస్తున్నారు. దీన్ని ఉపసంహరించుకోవాలి.

- ఇ.పుల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, పట్టణ పౌర సంక్షేమ సంఘం.

అవగాహన కల్పించాలి



సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం మంచిదే. కానీ వాహనదారులకు ఎలాంటి అవగాహన కల్పించకుండా ఉన్నఫలంగా వాటిని ఏర్పాటు చేసి అమలు చేయడం, జరిమానాలను విధించడం సరైంది కాదు. వెంటనే ఇప్పటి వరకు విధించిన జరిమానాలను రద్దు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలి.

- కె.ప్రభాకర్, జిల్లా కార్యదర్శి, ఎపి ఆటో వర్కర్స్ యూనియన్.

వచ్చిందంతా జరిమానాలకే..

రోజంతా తిని తినక కష్టపడి ఆటో తోలితే వచ్చేది రూ.ఆరు వందలు మాత్రమే. దానిలో అన్ని పోనూ మిగిలేది రూ.మూడువందలు మాత్రమే. రవాణా శాఖ నాకు మూడు వందలు జరిమానా విధించింది. ఎందుకు అని అడిగితే సిసి కెమెరాలు ద్వారా సిగ్నల్ జంప్ గుర్తించి జరిమానా వేసినట్లు నిర్ధారించారు. కూడళ్లలో ఎప్పటిలాగే పోలీసులు కంట్రోల్ చేసేవారు. కంట్రోలు కోసం కెమెరాలు ఏర్పాటు చేసిన విషయం తెలియక వెళ్లాను. తెలిసింటే వెళ్లేవాడిని కాదు. కష్టమంతా జరిమానాలకు పోతే కుటుంబం ఎలా బతకాలి.

- శాలు బాషా, ఆటో డ్రైవరు, కర్నూలు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

- మేయర్ రామయ్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని మేయర్ బివై.రామయ్య తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మేయర్ బివై.రామయ్య జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్, డాక్టర్ మల్లికార్జున, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హైదర్ అలీ, స్పోర్ట్స్ అథారిటీ సిఇఒ రమణ, నేస్తమ్ డిస్ట్రిక్ట్ లెవెల్ పాజిటివ్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి, ఎన్‌సిసి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వైద్యశాఖ, లెప్రసీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ రామయ్య

ప్రత్యేక ఓటరు నమోదును విజయవంతం చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో శని, ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.సృజన ఓటర్ నమోదు ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వివరిస్తూ ఫార్మ్స్ డిస్పోజల్‌కు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18-19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, మీడియాలో వచ్చిన వార్తలకు సంబంధించి నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించామన్నారు. జిల్లాస్థాయి నోడల్ అధికారులు 20 మంది, సెక్టోరల్ ఆఫీసర్లు 234 మంది, సెక్టోరియల్ పోలీస్ ఆఫీసర్లు 212 మందిని నియమించామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు. 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇర్ఒలను ఆదేశించారు. బిఎల్ఒలు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, ఇఆర్ఒలు మల్లిఖార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

పెనుమాడ చెరువులోకి చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలం కంబాలపాడు పంచాయతీ పెనుమాడ చెరువులో ఎపిఐఐఎటిపి పథకం 100 గ్రాంట్ కింద 24 వేల చేప పిల్లలను కర్నూలు జిల్లా మత్స్యశాఖ డిడి శ్యామలమ్మతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని మత్స్యశాఖ ద్వారా చెరువులలో చేప పిల్లలు విడుదల చేసి ఆరు నెలల తర్వాత చేపల ద్వారా వచ్చే ఆదాయం లాభసాటుగా ఉంటుందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి , జడ్పిటిసి కెఇ. సుభాషిని, తహశీల్దార్ రాజేశ్వరి, వైసిపి మండల కన్వీనర్ ఆర్‌బి వెంకట రాముడు, సహకార సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కటారికొండ మాధవరావు, అమకతాడు బాలు శేఖర్ పోతుగల్లు తెలుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే శ్రీదేవి



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

విభిన్న ప్రతిభావంతులకు ఆటలు పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో శుక్రవారం విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటలు పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్లను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. వేణుగోపాల్, మండల విద్యాశాఖాధికారులు వినోద్, వనజా కుమారి, విలీన విద్యా సమన్వయకర్త సాయిరాం మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

దస్తవేజు లేఖరుల పెన్ డౌన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో దస్తవేజులేఖరులు పెన్‌డౌన్ కార్యక్రమానికి తెర తీశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్లు నమోదు కోసం నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 ప్రైమ్ కార్డు సాఫ్ట్‌వేర్ ను వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. అందులో భాగంగా దస్తావేజు లేఖరులు తమ షాపులను మూసివేసి కర్నూలు జిల్లా రిజిస్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలకు పూనుకున్నారు. పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కొత్త సాఫ్ట్‌వేర్ వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ చందు, రామకృష్ణ, హనుమంతరావు, సిఎస్ మస్తాన్ సాహెబ్, నాగశేషులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దస్తావేజులేఖరులు



మేనిఫోస్టో వివరిస్తున్న గౌరుచరితారెడ్డి

టిడిపి తోనే రాష్ట్రాభివృద్ధి : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం:- బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కల్లూరు అర్బన్ 33 వార్డు ఇందిరమ్మ కట్టవద్ద నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యన్‌వి.రామకృష్ణ, 33వ వార్డు ఇన్‌చార్జి గోపికృష్ణ, కల్లూరు మాజీ ఎంపిపి వాకటి మాదేష్, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్.ఫిరోజ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, లక్ష్మీ రెడ్డి, పోలి రెడ్డి, అల్లిపీరా, పవన్ కుమార్, శేష సాయి, రాఘవేంద్ర ఆచారి, రాష్ట్ర మైనారిటీ నాయకులు మౌలాలి, అర్బన్ నాయకులు ధనుంజయ, మైనారిటీ నాయకులు దొడ్డిపాడు బాషా, ఖాజా మియా, ఖాజా హుస్సేన్, మున్న, సులేమాన్ , క్లస్టర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం అభివృద్ధి : హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



ముఖ్యమంత్రి వైయస్ జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం 24వ వార్డ్ 62వ సచివాలయం పరిధిలో కెసి కెనాల్, లక్ష్మీనగర్ వీధిలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలదండలు, బొకేలతో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. జగనన్న పరిపాలనలోనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని అన్నారు. వీధిలో ఉన్న డ్రెయినేజీ, మురుగు కాలువల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ ఆసిఫ్, డిష్ రాజు, సునీల్, సుచరిత, అర్చన్, అబ్బాస్ అలీ, అనీస్ ఖాన్, కల్పన, మధు, ముఖ్య నాయకులు గడ్డం రామకృష్ణ, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నేడు,రేపు ప్రత్యేక ఓటరు నమోదు

ప్రజాశక్తి -సి బెళగల్

సిబెళగల్ మండలంలో నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ ఉందని సద్వినియోగం చేసుకువాలని తహసీల్దార్ శేషఫణి సూచించారు. శుక్రవారం ర్యాలీ చేపట్టి ఈ రెండు రోజులు బిఎల్ఒలు పోలింగ్ బూతుల వద్ద ఉండి ఫారం 8 లో తప్పోప్పులు సరిచేయాలనీ, ఫారం 6 నమోదు పక్కడ్బందిగా చేయాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన కొత్తవారు కూడా నమోదు చేసుకోవాలన్నారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షోను సద్వినియోగం చేసుకోండి

షోను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా, అట్టహాసంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు, నంద్యాల ఎంపీలు డాక్టర్ సంజీవ్ కుమార్, బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎంఎ.హఫీజ్ ఖాన్, మేయర్ బివై.రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, కూడా వైస్ చైర్మన్ ప్రతాప్ సూర్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో షోను ప్రారంభించారు. మీద ప్రాపర్టీ షో స్టాళ్లను సందర్శించారు. నగర ప్రజలందరూ ప్రాపర్టీ షోను సందర్శించి తమకు నచ్చిన ప్రాపర్టీ లను ఎంచుకొని కొనుగోలు చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రాపర్టీషో కన్వీనర్ నగరూరు శ్రీనివాసరావు, ఎపి క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ రెడ్డి, అధ్యక్షులు సాయిరామిరెడ్డి, క్రీడాయి సభ్యులు కోరారు.


ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి



పతికొండలో మాట్లాడుతున్న న్యాయవాది అశోక్‌కుమార్

ప్రజాశక్తి-పత్తికొండ : ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జ్ దివ్య అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు నాలుగు స్తంభాల కూడలి దగ్గర అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తి దివ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగా చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాదని తెలిపారు. అడ్వకేట్ అశోక్ కుమార్ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు నాగేషు అంజి పాల్గొన్నారు.

మద్దికేర : ఏ ఒక్కరూ హెచ్ఐవి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి , డాక్టర్ రాగినీలు ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాగినీలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచాలని కోరారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణపై సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.



మద్దికెరలో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యసిబ్బంది

'ఫ్రైడే డ్రై డే



పాగింగ్ చేయిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఫ్రై డే - డ్రై డే' లో భాగంగా దోమ లార్వల వృద్ధిని అరికట్టడానికి నగరంలోని వివిధ ప్రాంతాల్లో నీటి నిల్వల నివారణ, స్ప్రేయింగ్ , అంగన్వాడి కేంద్రాల వద్ద మహిళలకు దోమకాటు నివారణ చర్యలపై అవగాహణ కల్పిస్తూన్న నగర పాలక సీనియర్ ఎంటామాలగిస్ట్ వేంకటేశులు, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలకల్ లో శనగ సాగుపై అవగాహన

ప్రజాశక్తి సి బెళగల్



శనగ పంటల సాగుపై ఏఓ మల్లేష్ కుమార్ శుక్రవారం పోలకల్ లో రైతులకు అవగాహన కల్పించారు. సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలని అప్పుడే దిగుబడులు సాధిస్తారని పేర్కొన్నారు. రబీ సాగులో చేసిన పంటలపై మెలకువలు పాటించాలన్నారు.

అంగన్వాడీ హెల్పర్స్‌కు ఉద్యోగోన్నతి

- సిడిపిఒ నిర్మలాదేవి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్



అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తున్న ఎమ్మెల్యే

అంగన్వాడీ హెల్పర్స్‌కు టీచర్స్‌గా ఉద్యోగోన్నతి కల్పించినట్లు సిడిపిఒ నిర్మలా దేవి తెలిపారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి సమక్షంలో ఉద్యోగోన్నతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడారు. పాండవగల్లు మూకమ్మ, సాదాపురం సుజాత, పెద్దహరివాణం లక్ష్మీ, సుల్తానాపురం రాజేశ్వరి, ఆరేకల్ మేరీలకు అపాయింట్‌మెంట్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పని చేసినందుకే ఉద్యోగోన్నతులు లభించాయని చెప్పారు. సూపర్‌వైజర్ రాగిణి వసంత, సీనియర్ అసిస్టెంట్ శంకర్ పాల్గొన్నారు.

జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - మంత్రాలయం



గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలులో జరగనున్న ఎఐకెఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 15, 16, 17న జాతీయ సమావేశాల బహిరంగ సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎఐకెఎస్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని తెలిపారు. నరేంద్ర మోడీ తెచ్చిన నల్లచట్టాలను తిప్పి కొట్టడంలో కీలకమైన పాత్ర ఎఐకెఎస్ పోషించిందని పేర్కొన్నారు. ఎఐకెఎస్ జాతీయ సమావేశాలు మొట్టమొదటిసారి కర్నూలు నగరంలో జరుగుతున్నాయని, ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించిన నాయకులు పాల్గొంటారని తెలిపారు. జాతీయ సమావేశాల సందర్భంగా డిసెంబర్ 15న కర్నూలు నగరంలో ప్రదర్శన సభ ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడంలో అలసత్వం ప్రదర్శిస్తోందని విమర్శించారు. జిల్లాలో ఉన్న 25 మండలాలను కరువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాబోవు కాలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. మండల నాయకులు జయరాజు, ప్రాణేష్, వీరేష్, అంజి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు సచివాలయం పరిధిలో రెండో రోజూ 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాలను వివరించి, సంబంధించిన కరపత్రాలను అందజేశారు. వార్డు, పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఐఎబి స్కీం కింద రూ.142 కోట్లతో జిడిపి నుంచి నీటిని పంపింగ్ చేసేందుకు నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధిలో రూ.2.28 లక్షల రికవరీకి ఆదేశం

ప్రజాశక్తి - కౌతాళం

ఉపాధి హామీ పనుల్లో రూ.2.28 లక్షల అవినీతి జరిగినట్లు గుర్తించామని, రికవరీకి ఆదేశించామని ఏపీడీ సలీం బాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో 16వ సామాజిక తనిఖీ వేదిక కార్యక్రమాన్ని ఎంపిపి అమ్రేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఉపాధి పనుల కింద రూ.9.47 కోట్లతో 706 పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో డిఆర్‌పిల ద్వారా సామాజిక తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. ఇందులో పెనాల్టీ కింద రూ.54 వేలు, ప్లాంటేషన్ పనుల్లో రూ.52 వేలు, ఇష్యూస్ డ్రా ఫుడ్‌లో రూ.1.18 లక్షలు, పిఆర్ పనుల్లో రూ.1000, మొత్తం రూ.2,28,027 అవినీతి జరిగినట్లు గుర్తించామని తెలిపారు. ఈ నగదును రికవరీ చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. వాటర్‌షెడ్ పీడీ మాధురి లత, ఏపీడీ లోకేష్, ఎంపిడిఒ సుబ్బరాజు, ఎపిఒ జుబేర్ అహ్మద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి...

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జయరామ్

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శుక్రవారం కారుమంచి గ్రామంలో వైస్ ఎంపిపి చంద్రకళ, సర్పంచి లక్ష్మీ ఆధ్వర్యంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి గుమ్మనూరు జయరామ్, వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. రూ.43.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రూ.10 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలను ప్రారంభించారు. అనంతరం సచివాలయం నిర్మాణానికి స్థల దాత జోగి రంగన్నకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి హయాంలో ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో 175కు 175 సీట్లు గెలిచి, మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కారుమంచి మేజర్ పంచాయతీ అయిన వెంగళాయిదొడ్డి గ్రామాలకు రూ.23,51,90,000తో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, మండల జెసిఎస్ కన్వీనర్ బసవరాజు, మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు, సొసైటీ సిఇఒ అశోక్, నాయకులు రాజన్న గౌడ్, కౌలుట్ల, ఆంజనేయ, మండల కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ఎంపిటిసి రాధాకృష్ణ, సర్పంచులు హరికృష్ణ, తోజయప్ప, ఎంపిడిఒ రాణెమ్మ, ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, తిమ్మప్ప, ప్రకాష్, లక్ష్మన్న, శివ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి జెండాను ఎగురవేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. రెండు సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కిట్లను పంపిణీ చేశారు. సచివాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయించిన కురువ లక్ష్మయ్యను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అభినందించారు. ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కిరణ్, వైసిపి నాయకులు వెంకోబ, రోగప్ప, బొజ్జప్ప, రవి రెడ్డి, మేకల నారాయణ, పెద్దయ్య, లక్ష్మయ్య, రాజు, అడ్వకేట్ విజయ్ పాల్గొన్నారు. **ఆదోని**లోని 18వ వార్డులో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, జెసిఎస్ కన్వీనర్ ఫయాజ్, రఘునాథ్ రెడ్డి, చలపతి మాట్లాడారు. గత ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం వివరించారు. ప్రతి గడపనూ సందర్శించి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. తాయన్న, నాగరాజు, సిద్ధ, విశ్వనాథ్, చిన్న, వెంకటేష్, మనీ, మహేంద్ర, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ పాల్గొన్నారు. **కోసిగి** మండలంలోని జుమ్మాలదిన్నె సచివాలయంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఎంపిపి ఈరన్న, వైసిపి మండల అధ్యక్షులు బెట్టనగౌడ్, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు ఎన్.నరసింహులు హాజరయ్యారు. ముందుగా వైసిపి జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

ఇండిపెండెంట్‌గా పోటీకి సిద్ధం

- తిక్కారెడ్డికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సవాల్

మంత్రాలయం : నియోజకవర్గ నుంచి తిక్కారెడ్డిపై ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సవాల్ విసిరారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడారు. ఇద్దరమూ పార్టీలకతీతంగా ఇండిపెండెంట్లుగా పోటీ చేద్దామని ఇటీవల మాధవరం గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరణలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి సవాల్ విసిరారని పేర్కొన్నారు. మాధవరం గ్రామంలో జెండా సమస్యపై విజయవాడలో ఉన్న తనను బాధ్యుని చేసి మాట్లాడారని చెప్పారు. తాను వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నుంచి అనుమతి తీసుకుని ఇండిపెండెంట్‌గా నిలబడతానని తెలిపారు. తిక్కారెడ్డి కూడా చంద్రబాబుతో అనుమతి తీసుకుని రంగంలో దిగాలని, ఎవరు గెలిస్తారో చూద్దామని సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల ప్రజలు తన వెంట ఉన్నారని, ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ఓటమి ఉండదని చెప్పారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్



మంత్రాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

IN THE COURT OF THE SECOND ADDITIONAL DISTRICT JUDGE OF KURNOOL AT ADONI
A.S. 1 OF 2022

Between:-
K.Anjineyulu. ...APPELLANT
VERSUS
1. A.C.Phanibhushan Reddy
2. N.Yerri Swamy. ...Respondents

NOTICE

Respondent no.2
N. Yerri Swamy s/o Nese Narasappa,
Hindu, aged about 44 years, H.No. 17/232,
Amaravathi Nagar, Adoni cell No.9256984236
Sir,

Please take notice that the honorable court has ordered notice/summons to you in the above case filed appeal against the decree and judgment in O.S.258/2015 on the file of Principal Junior civil judge court Adoni. The above case is posted for service of summons to you on 6.12.2023 for your appearance. Take summons that if you do not appear on 6.12.2023 at10.30A.M before the above mentioned court either personally or through your advocate then you will be set exparte.

C.Giridhar
Advocate for plaintiff

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 632/2020

బి.పద్మావతమ్మ. ...వాది
-Vs-
పి. ఈశ్వర్‌రెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు
పి. ఈశ్వర్‌రెడ్డి తండ్రి పి.బహ్మారెడ్డి,
కేరాఫ్ షాప్ నెం.7 మరియు 8,
గజానన కిరాణం షాప్,
సి.క్యాంపు సెంటర్, కర్నూలు సిటి.

పై నంబరు దావాలో వాది అయిన బి.పద్మావతమ్మ, ప్రతివాది అయిన మీనుండి దావా మొత్తము రూ. 2,47,600/-లు మరియు 24% ప్రకారం వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినది. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 18-1-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
కాటం శ్రీనివాసరెడ్డి,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.70/2021

మంగలి రామక్రిష్ణ. ...అర్జీదారు
-వర్సెస్-
మంగలి మద్దయ్య వగైరా. ...రెస్పాండెంట్లు

1,8,10,11 మరియు 12 రెస్పాండెంట్లకు నోటీసులు
1.మంగలి మద్దయ్య తండ్రి ఎల్లప్ప,
క్రిష్ణానగర్, కర్నూలు
8. నేసే మధు తండ్రి పుల్లయ్య,
నివాసం: కల్లూరు ఎస్టేట్, పెద్దఅంగడి దగ్గర,
దర్గా ప్రక్కన, కల్లూరు, కర్నూలు.
10.పురుషోత్తం తండ్రి రామరాజు,
ఇంటి.నెం. 70-93,పెద్దఅంగడి దగ్గర,
కల్లూరు, కర్నూలు.
11. మంగలి రవి ఫైనాన్స్ వ్యాపారం,
నివాసం షరీన్‌నగర్, రాములవారి ఆలయం ఎదురుగా,
కర్నూలు.
12. మంగలి మాధవస్వామి తండ్రి ఎల్లప్ప,
నివాసం. షరీన్‌నగర్, పార్కు వెనుక,
మంగలిగేరి, కర్నూలు

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు అయిన మంగలి రామక్రిష్ణ తండ్రి యం.గోకారి, ఇంటి.నెం. 77/10-ఎ-1, చింతలమునినగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేశారు. ఇందులో 1,8,10,11,12వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున కోర్టువారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 14-12-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 14-12-2023
కె.లోకేశ్వరరెడ్డి,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

'ఆడుదాం.. ఆంధ్ర'ను విజయవంతం చేద్దాం : ఎంపిపి అమ్రేష్

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఆడుదాం.. ఆంధ్ర'ను సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎంపిపి అమ్రేష్, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి కోరారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. మండల కో ఆప్షన్ సభ్యులు మాబు సాహెబ్, మండల ప్రత్యేకాధికారి ఆచార్యులు, ఎంపిడిఒ సుబ్బరాజు, సర్పంచి పాల్ దినకర్, ఎంఇఒ శోభారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ ఇమ్మానుయేల్, రామ శిరీష పాల్గొన్నారు.

చిప్పగిరి : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్‌ను ప్రవేశపెట్టిందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సివి.కొండయ్య, స్పోర్ట్స్ ట్రైనింగ్ అధికారి మహేష్ సూచించారు. మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ అధికారులు, ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న పిఇటిలతో 'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గోడపత్రికను విడుదల చేశారు. ఇఒఆర్‌డి బాలన్న, ఎంఇఒలు సావిత్రమ్మ, బాలనాయుడు పాల్గొన్నారు.



కౌతాళంలో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

'ఆందోళనకు సిద్ధం కావాలి'

ఆదోని : ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకునేందుకు సిద్ధమని ఆదోని న్యాయవాదుల జెఎసి సభ్యులు జీవన్ సింగ్, మన్సూర్ హమద్ తెలిపారు. శుక్రవారం ఆదోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు అనిత భాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఈ చట్టం వల్ల రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని చెప్పారు. ఈనెల 15 వరకు వివిధ రూపాల్లో నిరసనలు చేపడతామని, అందరూ సహకరించాలని తెలిపారు. న్యాయవాదులు అబ్దుల్ రషీద్, తబ్రేజ్, హాజీ, బార్ అసోసియేషన్ నాయకులు సావిత్రి, రాణి పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- విజయనగరం జట్టు విజేత

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో మూడు రోజులుగా జరుగుతున్న కీర్తిశేషులు మేకల పెద్ద రంగస్వామి స్మారక 70వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడాకారినులు హాజరయ్యారు. శుక్రవారం ఫైనల్ మ్యాచ్ విజయనగరం, శ్రీకాకుళం జిల్లా జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో విజయనగరం జట్టు విజేతగా నిలిచింది. రెండో స్థానంలో శ్రీకాకుళం, మూడు, నాలుగు స్థానాల్లో విశాఖ, గుంటూరు జట్లు నిలిచాయి. ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మోహన్ రెడ్డి, గోనెగండ్ల ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ హాజరై షీల్డ్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రస్థాయి పోటీలను గోనెగండ్లలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ఎంపిక

మూడు రోజులపాటు సాగిన ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో జిల్లాలోని వివిధ జట్ల నుంచి ప్రతిభ కనబరిచిన 16 మంది క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఎం.తిరుపతమ్మ (కృష్ణా జిల్లా), కె.గౌరి (విశాఖపట్నం), ఎస్.రామలక్ష్మి (విజయనగరం), కె.సంధ్య (శ్రీకాకుళం), ఎం.సోనీ (చిత్తూరు), ఎం.భువన (విజయనగరం), పి.వరలక్ష్మి (గుంటూరు), ఎస్.హసీనా (శ్రీకాకుళం), వి.కవిత (కర్నూలు), ఎస్.రామలక్ష్మి (విశాఖపట్నం), శ్రావణి (శ్రీకాకుళం), పి.రేవతి (కర్నూలు), త్రివేణి (గుంటూరు), హర్షిత (శ్రీకాకుళం), నందిని (ప్రకాశం), తన్వి నాయుడు (కృష్ణా జిల్లా) క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరందరూ ఈనెల 10న పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ఎలమంచిలి శ్రీకాంత్, సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ గాయత్రి, కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుబేర నాయుడు, జాకీర్ హుస్సేన్, నంద్యాల జిల్లా ఎపి.రెడ్డి పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు : సర్పంచి

ప్రజాశక్తి - మంత్రాలయం

వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేని సర్పంచి భీమయ్య తెలిపారు. రాంపురం రెడ్డి సోదరులు బీసీలకు హోదాలు కల్పించి రాజకీయ అభివృద్ధికి పునాది వేశారని చెప్పారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వార్డు సభ్యులు జగదీష్ స్వామి మాట్లాడారు. నియోజకవర్గంలో బీసీలందరూ ఐక్యంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి టికెట్‌ను బీసీలకు కేటాయిస్తే కచ్చితంగా గెలుస్తామని ఒక బీసీ నాయకుడు చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. బీసీలందరూ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి మద్దతుగా ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని 2024 ఎన్నికల్లో నాలుగోసారి గెలిపించుకుంటామని చెప్పారు. వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, నాయకులు బొంబాయి శివ, ఆడిట్ శంకర్, రచ్చుమర్రి నాయకులు రోగప్ప, బంగారు బాబు, చెట్నిహళ్లి సర్పంచి అంజినయ్య, ఎంపిటిసి రామాంజనేయులు, ఉప సర్పంచి వీరనాగప్ప, నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

'ప్రత్యేక ఓటరు క్యాంపును సద్వినియోగం చేసుకోండి'

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో శనివారం నుంచి జరిగే ప్రత్యేక ఓటరు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఒలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నా, తప్పొప్పులను సరి చేసుకోవాలన్నా, మార్పులు, చేర్పులు ఉన్నా, లేక ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయాలన్నా ఈ క్యాంపు ఉపయోగపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఒలు ఓటరు నమోదు ప్రక్రియకు వచ్చే ఓటర్లతో వారి విషయాలు క్షుణ్ణంగా విని వాటిని పరిష్కరించాలని సూచించారు. తప్పుల్లేకుండా ఓటరు జాబితాగా తయారు చేయాలని పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి పాల్గొన్నారు.

గంగపుత్రుల ఆధ్వర్యంలో వైభవంగా గంగాదేవి ఆలయ కలశ స్థాపన

- పూజల్లో పాల్గొన్న పీఠాధిపతులతో పాటు ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని తుంగభద్ర నదీతీరంలో గంగపుత్రుల కుల దేవత గంగాదేవి ఆలయ గోపురం కలశ స్థాపనను గంగపుత్రుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తుంగభద్ర నది వరదకు శిథిలమైన గంగమ్మ ఆలయాన్ని చందాలు సేకరించి పునర్నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ప్రారంభోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు. రాజకీయాలకు అతీతంగా గంగపుత్రులైన బెస్త కులస్తులు ఆలయంలో విశేష పూజలు చేయించారు. గంగపుత్రుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పాభిషేకంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. పీఠాధిపతులు అమ్మ వారిని దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డిని, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డిని ఆహ్వానించారు. ఆలయం చేరుకున్న ప్రముఖులకు పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు. బెస్త కులానికి చెందిన యువతులు, మహిళలు కలశాలతో ముందు రాగా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా గంగమాతను డిజె, డప్పు వాయిద్యాలతో, మంగళ వాయిద్యాలతో వైభవంగా ఊరేగించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్నదానం చేశారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పూజారి వ్యాసరాజాచార్, అశోక్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, చావిడి వెంకటేష్, అమర్‌నాథ్ రెడ్డి ముఖ్య నాయకులను సన్మానించారు. గంగాదేవి ఆలయ కలశ స్థాపనలో ప్రముఖ పాత్ర వహించిన సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, సుంకప్ప హర్షం వ్యక్తం చేశారు.



పూజల్లో పాల్గొన్న పీఠాధిపతులు, సీతారామిరెడ్డి



పూజల్లో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి, నాయకులు

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలించవచ్చని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ వీధుల గుండా భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎయిడ్స్ అనే వ్యాధి ఎలా సోకుతుందో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నివారణ ఏమిటనే విషయాలపై అక్కడ వచ్చిన వారికి వివరించారు. ఐఎంఎ ఆదోని సెక్రటరీ మధుసూదన్, ట్రెజరర్ ఆదిత్య కుమార్, జాయింట్ సెక్రటరీ సందీప్, ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ మాలిక్ ఉన్నారు. అలాగే ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్, రీజియన్ ఛైర్మన్ ప్రసాదరావు, పట్టణ అధ్యక్షులు ధర్మారెడ్డి, ఈసీ మెంబర్లు ఓం ప్రకాష్, డాక్టర్ ఉషా రావు, వనపరాజు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునప్ప, నవోదయ వైస్ ప్రిన్సిపల్ కె.చందిరన్, ఎకె.బసవరాజ్, కె.హరీష్ కుమార్, మీనాచంద్రన్, సూర్య కళ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

ప్రజాశక్తి - కోసిగి



కోసిగిలో ఎన్నికైన యుటిఎఫ్ సభ్యులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప తెలిపారు. శుక్రవారం యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. నాగమణి, ఎల్లప్పలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విలీనం పేరుతో ప్రభుత్వ విద్య నిర్వీర్యం అవుతోందని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్ చేతుల్లో పెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అనంతరం ఎన్నికల అధికారి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దావీదు ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కె.చిన్నవీరన్న, ప్రధాన కార్యదర్శిగా కె.లక్ష్మన్న, ఆర్థిక కార్యదర్శిగా కిరణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పెద్దారెడ్డి, విజయ్ కుమార్, సుమలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారి నాగరాజు, జిల్లా కార్యదర్శి నరసింహులు, మండల సభ్యులు రవికుమార్, శంకరయ్య, పాలాగి, నాగరాజు, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

- యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హుస్సేని, రామాంజనేయులు

ఆదోనిరూరల్ : ఉపాధ్యాయుల హక్కుల కోసం, విద్యారంగ సమస్యలపై పోరాడడంలో యుటిఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హుసేని, వై.రామాంజనేయులు తెలిపారు. మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడారు. విద్యా బోధనలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయిస్తూ, అదే సమయంలో ఫలితాలపై ఒత్తిడి చేస్తూ ఉపాధ్యాయులను వేధించడం సరికాదని తెలిపారు. ఈనెల 3న కర్నూలులో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలు చేస్తామని, ఉపాధ్యాయులు జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఆదోని రూరల్ గౌరవాధ్యక్షులు బి.కృష్ణుడు, యుటిఎఫ్ నాయకులు పి.రంగనాయకులు, ఎస్.శ్రీకాంత్, శ్రీకాంతుడు, ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

NAME CHANGE

By this deed I, the undersigned SHAIK FATHIMA BEE (New Name) W/o SHAIK SULEMAN BASHA, Previously called SHAIK FATHIMA (Old Name) Resident of H.No.87/1101 A-381-A, 4th Class Employees Colony, Ganesh Nagar, Kurnool City, Kurnool District-518002, Andhra Pradesh (address) solemnly declare:-

రిజిస్టర్డ్ ల్యాండ్ పాస్ బుక్, దస్తావేజు పత్రాలు మిస్ అయ్యాయి

ఆర్.కుమార్ తండ్రి ఆర్.ఎం.శుభాకరరావు వయస్సు 55 సంవత్సరాలు, ఇంటి నెం. 7-125, ఎ.బి.ఎం పాలెం, గార్గేయపురం గ్రామం, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518452 అనే నేను నా యొక్క రిజిస్టర్డ్ ల్యాండ్ పాస్ బుక్, దస్తావేజు పత్రాలు మిస్ అయ్యాయి. నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని ఎకరం 0.50 సెంట్ల విస్తీర్ణంలో సర్వే నెం.294 మరియు 2.00 సెంట్ల విస్తీర్ణంలో సర్వే నెం.295 కలిగి ఉన్న డాక్యుమెంట్లు, కర్నూలు జిల్లా, ఓర్వకల్ మండలం, మీదివేముల గ్రామంలో ఎకరాల విస్తీర్ణం 2.50 సెంట్లు, మరియు సర్వే నెం.418 1బి విస్తీర్ణం 0.16 సెంట్లు, సర్వేనెం.203/1బి ఎకరాలు 0.76 సెంట్లు, మొత్తం 0.92 సెంట్లు విస్తీర్ణం, కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం. మరియు 1137 & 540 నంబర్లతో కూడిన రిజిస్టర్డ్ ల్యాండ్ పాస్ బుక్, దస్తావేజు పత్రాలు. నేను పైన పేర్కొన్న పత్రాలను పోగొట్టుకున్నాను. గార్గేయపురం గ్రామం నుండి కర్నూలుకు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు మిస్ అయ్యాను. నేను ఎంత ప్రయత్నించినా దానిని కనుగొనలేకపోయాను. కావున ఎవరికైనా దొరికన ఎడల పై చిరునామాకు తెలియజేయగలరు.

మహారాజ శ్రీ ఆడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి : గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా.
ఇ.పి.నెం.29/2017 ఇన్ ఓ.యస్.నెం.52/2005

పులుసూరు సుదర్శన్ తండ్రి పి.శేషన్న,
ఇంటి.నెం. 40/740-సి, ధర్మపేట, కర్నూలు టౌన్.
...డి.హెచ్.ఆర్
- ఎదురి -
మద్దూరు వెంకట్రామిరెడ్డి డైడ్ బై ఇతని వారసులు
...జె.డి.ఆర్స్

వేలం ప్రకటన

మద్దూరు వెంకట్రామిరెడ్డి డైడ్ బై ఇతని వారసులు
1. శ్రీమతి శారదమ్మ భర్త లేటు యం.వెంకట్రామిరెడ్డి, వయస్సు 59 సంవత్సరాలు.
2. యం.రాఘవేంద్రర్ రెడ్డి తండ్రి లేటు యం.వెంకట్రామిరెడ్డి, వయస్సు 26 సంవత్సరాలు.
3. యం.గిరీశ్వర్ రెడ్డి తండ్రి లేటు యం.వెంకట్రామిరెడ్డి, వయస్సు 24 సంవత్సరాలు.

అందరి నివాసం చాగా పురం గ్రామము, ఇటిక్యాల మండలం, ప్రస్తుతం అందరి నివాసం ఉండే ప్రాంతము,నిడ్జూరు గ్రామం, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా.

యం.వెంకట్రామిరెడ్డి, గారు చేసిన అప్పుకుగాను కోర్టు ద్వారా ఈ క్రింది ఉదాహరించిన జె.డి.ఆర్స్ యొక్క అనుభవంలో ఉండి వ్యవసాయం చేయుచున్న భూమి మరియు ఎగ్జిక్యూషన్ పిటిషన్ క్రింది షెడ్యూలు దాఖలు చేయబడిన భూమిని పై కోర్టువారు తేది 15-12-2023 ఉదయం 10.30 గంటలకు వేలం వేయుటకు కోర్టు వారు నిర్ణయించినారు. కావున కావలసిన వారు వేలం పాటలో పాల్గొనవచ్చును.

దిగువ షెడ్యూలు: భూమిపై ఎలాంటి అన్యాక్రాంతము చేయలేదు. మరియు జె.డి.ఆర్స్. వ్యవసాయం చేస్తూ తన అధీనంలో ఉన్న భూమి జోగులాంబ గద్వాల జిల్లా, చాగాపురం గ్రామం,ఇటిక్యాల మండలం, అలంపూర్ సబ్-రిజిస్ట్రేషన్ అఫీస్ పరిధిలో గల భూమి హద్దులు: ఈ యొక్క భూమిని యలగమాన్ చేను అంటారు. సర్వే నెం.331/ఎ-1, ఎకరములు : ఎ.5-13 గుంటలు.

హద్దులు:
తూర్పు : యమ్.రామిరెడ్డి పొలం.
పడమర : చిన్న నాగిరెడ్డి పొలం.
ఉత్తరం : పెద్దనాగిరెడ్డి పొలం
దక్షిణం : బాపిరెడ్డి పొలం.

వేలం వేయు తేది : 24-08-2023

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 15-12-2023
కె.ఆనందరావు,
బి.రాజేష్‌కుమార్,
అడ్వకేట్స్ ఫర్ జె.డి.ఆర్స్
గద్వాల.



మాట్లాడుతున్న అధికారులు

'ఆడుదాం ఆంధ్రా'పై సమావేశం

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా -2023' క్రీడలను సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించబోతున్న నేపథ్యంలో నందికొట్కూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో, ప్రభుత్వ,జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులకు పట్టణంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సమావేశ మందిరంలో సంసిద్ధత సమావేశం నిర్వచించారు. ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మున్సిపల్ కమిషనర్ కిషోర్, మండల విద్యా శాఖ అధికారిణి ఫైజున్నిస బేగం హజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఈ క్రీడా పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎంపిడిఒ యం. శోభారాణి మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు క్రీడల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ నమోదు ప్రక్రియలో వార్డు వాలంటీర్లు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఎంఇఒ మాట్లాడుతూ మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్రీడాకారుల రిజిస్ట్రేషన్, క్రీడల నిర్వ హణ, సంబంధిత క్రీడల్లో సచివాలయ సిబ్బందికి శిక్షణ, మౌళిక వసతులు, కమిటీల ఏర్పాటు, విధి విధానాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కర్నూలు జిల్లాల శాప్ కో- ఆర్డినేటర్ లు స్వామిదాసు రవి కుమార్, శ్రీనాథ్ పెరుమాళ్ళ నియోజక వర్గ ఇంఛార్జి శ్రీమతి డోరతి, మండల ఇంఛార్జి వీరన్న, జూనియర్ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ రియజుద్దిన్, ఫిజికల్ డైరెక్టర్ లు విజయ కుమారి, రాజేశ్వరి, సరస్వతి, పద్మ లత, రామ కృష్ణ, సుంకన్న, రాగన్న తదితరులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులకు పక్కాగృహాలు నిర్మించాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోనిచెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను, అధికారులను కోరారు. శుక్రవారం నాడు ఆయన ఆత్మకూరు మండలంలోని,రుద్రకోడూరు చెంచుగూడెం గిరిజనులతో ఆయన మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుగిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా.. అధికారులు గిరిజనుల సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించటంలో విఫలమయ్యారన్నారు. రుద్రకోడూరు చెంచుగూడెంలో దాదాపు 40 కుటుంబాల చెంచు గిరిజనులు నివసిస్తున్నారని వారికి ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం పక్కాగృహాలు నిర్మించడం జరిగిం దని, ఆ గృహాలు నేడు శిథిలావస్థకు చేరాయని, అవి చెంచు గిరిజనులకు నివాసయోగ్యంగా లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకొని పోయి చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని ఆయన కోరారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న బ్రహ్మానంద చారి

పుస్తకం మంచి నేస్తం : జెకెఆర్

ప్రజాశక్తి - బనగానపల్లె

పుస్తకం అందరికీ మంచి నేస్తం అని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని రామకృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో పాఠశాలలోని 185 మంది విద్యార్థులకు వివిధ రకములైన పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం పుస్తకం విశిష్టత -విద్యా విశిష్టత పై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బ్రహ్మానంద చారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రమించి పార్టీని గెలిపిద్దాం : టిడిపి



మాట్లాడుతున్న తెదేపా నాయకులు భార్గవరామానాయుడు

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలంతా కలసి కట్టుగా శ్రమించి టిడిపిని గెలిపిద్దామని టిడిపి ఆళ్లగడ్డ నాయకులు భార్గవరామా నాయుడు అన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని మహబూబ్ సినిమా థియేటర్ సమీపంలో మాజీ సర్పంచి అన్సర్బా ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా తీసుకుపోవాల న్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు కొలిమి ఉసేనవలి, కొలిమి షరీఫ్, మౌలాలి, హనీష్ జెట్టినాగరాజు, గఫార్, అజీం తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

రబీ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలను రైతులు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి తెలిపారు. శుక్రవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో సర్పంచ్ సంజీవరాయుడు అధ్యక్షతన గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి మాట్లాడుతూ రబి పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు ప్రారంభి ంచడం జరిగిందని, రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా వాతవరణ కేంద్రం సూచన మేరకు 4-5 తేదీలలో తూఫాను ప్రభావం ఉన్నందున కళ్ళాల్లో ఉన్న ధాన్యం కోతకు వచ్చిన మినిము, వరి పంటకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో గొడిగనూరు పంచాయతి కార్యదర్శి దస్తగిరి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దతో విద్యార్థుల కళ్లలో ఆనందం

- జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - అవుకు

ముఖ్యమంత్రి జగనన్న గోరుముద్ద పతకం విద్యార్థుల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతోందని అవుకు మండలం జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలోని ఎస్సీ పాఠశాలలో మధ్యాహ్నం విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే జగనన్న గోరుముద్ద పతకం విద్యార్థులకు మంచి రుచికరమైన పౌష్టికాహారంతో కూడినటువంటి భోజనాన్ని అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందని మంచి నాణ్యత కూడినటువంటి ఆహారాన్ని అందిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి

పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం : భూమా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. స్థానిక స్వగృహంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ రామ్‌ల సమక్షంలో రుద్రవరం మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నకేశవులు, శరవయ్య, శ్రీను, వంగల చిన్న సుబ్బారాయుడు, సుద్దుల వెంకట సుబ్బయ్య , కొండయ్య , సుద్దుల వెంకటేష్ , సుద్దుల చిన్న వెంకటేష్, ప్రసాద్, ధోన్ను రమణయ్య ,వన్నెం రాముడు లకు చెందిన 30 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి కోరారు.



మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

భూ హక్కుపై కోర్టును ఆశ్రయించే అవకాశం ఉండాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

భూ హక్కు చట్టం వల్ల పేద ప్రజలు సివిల్ కోర్టును ఆశ్రయించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూర్ పట్టణంలోని న్యాయ వాదులు శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కుల చట్టం-23 గూర్చి చర్చించి చదివి న్యాయవాదులు అందరికీ అవగాహన కల్పించి ఈ చట్టం వల్ల పేదవాళ్లకు అన్యాయము జరుగుతుందని భూ హక్కుల చట్టాలపై సివిల్ కోర్టుకి ఎటువంటి పరిధి ఉండదని ఎమ్మార్వో, ఆర్డీవో, టైటిలింగ్ ఆఫీసర్లుగా నియమిస్తే, ప్రజలకు అధికారుల దగ్గర న్యాయం జరగకపోతే సివిల్ కోర్టుకు వచ్చే అవకాశం ఈ చట్టం ద్వారా కోల్పోతారన్నారు. అనంతరం డిసెంబర్ 15 వరకు విధులు బహిష్కరిం చాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బార్ ప్రెసిడెంట్ కేశవరెడ్డి, సెక్రటరీ రవికుమార్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



బాల కార్మికులతో పని చేయించడం నేరం: మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

బాల కార్మికులతో పని చేయించడం నేరమని మున్సిపల్ కమిషనర్ పి. కిషోర్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థలలో బాల కార్మికుల పనిచేస్తూ ఉంటే వారిపై రూ. 50 వేలు జరిమానా, 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సంస్థలలో పనిచేసే పిల్లలు ఉన్నా లేక మీ చుట్టుపక్కల ప్రాంతాలలో గుర్తించిన అట్టివారిని బడికి గాని, కాలేజీకి గాని పంపుటకు సహకరించాలని అన్నారు. 6 నుండి 18 సంవత్స రాలు వయసు గల పిల్లలు చదువు మానేసి ఉంటే వారిని ఏదైనా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పట్టణంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని కోరారు.

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీదేవి

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి



ప్రజాశక్తి-తుగ్గలి

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో రూ. 87 లక్షలతో చేసిన వివిధ రకాల అభివృద్ధి పనులను సర్పంచి పుష్పావతి, ఎంపిటిసి రామాంజనమ్మతో కలిసి పత్తికొండ ఎమ్మెల్యే ప్రారంభించారు. సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అన్నారు. రైతుల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వాటికి తగినంత సమాచారం అందించేందుకు ప్రతి సచివాలయంలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. రైతుల బాగుండాలని ఉద్దేశంతో జలకల కింద రైతులకు బోర్లు వేసి వారికి ఉచితంగా అన్ని వసతులను కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తపనతో ప్రతి సచివాలయంలో హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చేసి చూపించారన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతో ప్రతి సచివాలయానికి రు. 20 లక్షల సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. పత్తికొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో రూ.కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానన్నారు. సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు, సర్పంచు పుష్పావతి, ఎంపిటిసి రామాంజనమ్మ, సర్పంచిగౌరవ సలహాదారు గూటపల్లి రవి, నాయకులు రామచంద్ర రెడ్డి, టిఎండి హుస్సేన్ పాల్గొన్నారు.

రైతులకు బోర్ మోటర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



15న కడపలో సదస్సు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 15న కడపలో నిర్వహించే రాయలసీమ జిల్లాల పంచాయతీరాజ్ అసోసియేషన్ సదస్సును జయప్రదం చేయాలని ఎపి పంచాయతీ రాజ్ చాంబర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోడుమూరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ ఛాంబర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కోడుమూరు సర్పంచి భాగ్య రత్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిర్రుప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15న కడప నగరంలో రాయలసీమ జిల్లాల పంచాయతీరాజ్ సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు అన్ని గ్రామాల నుండి ప్రస్తుత , మాజీ సర్పంచులను ,ఎంపిటిసిలను, జడ్పిటిసిలను ,వార్డు సభ్యులను పాల్గొనేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి సర్పంచుల ఖాతాలో జమ చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సిబి.లత, కెవి.రాంబాబు , మాజీ ఉపసర్పంచి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు



ఆడుదాం ఆంధ్ర ఎవరికోసం: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

ఆడుదాం ఆంధ్రలో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు, క్రీడా సామాగ్రి రవాణా చార్జీలు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని కెకె భవన్‌లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. నగేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు క్రీడాకారుల గురించి గొప్పలు చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లయినా ఇప్పటికీ 80శాతం మంది క్రీడాకారులకు వైఎస్ఆర్ ప్రోత్సాహక బహుమతులను అందించలేదనిఅన్నారు. కర్నూలు జిల్లాకు రూ.20 లక్షలు పెండింగ్లో ఉందన్నారు. క్రీడలను సరుకుగా మార్చడంలో భాగంగా పే అండ్ ప్లే విధానాన్ని తీసుకువచ్చారన్నారు. స్టేడియాలు క్రీడా మైదానాలు స్విమ్మింగ్ పూల్ జిమ్ సెంటర్లు ఇండోర్ స్టేడియాలు ఇప్పటికే 13 ఇండోర్ స్టేడియాలను 52 బ్యాడ్మింటన్ 10 టెన్నిస్ నాలుగు స్కేటింగ్ దాదాపు అన్ని స్విమ్మింగ్ పూల్స్ ను ప్రవేట్ వ్యక్తులకు అప్పచెప్పారన్నారు. క్రీడలు ఆడిపించే కోచ్ లు సైతం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో కొనసాగిస్తున్నారని, తక్కువ జీతాలతో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని అలాంట వారు క్రీడల పైన ఎలా దృష్టి పెడతారని విమర్శించారు. అలాగే క్రీడలకు బడ్జెట్లో ఎంత కేటాయించారని ప్రశ్నించారు. క్రీడలు ఆడిపించే వారికి పే అండ్ ప్లే టార్గెట్ పెట్టడం డబ్బులు కట్టిన వాళ్లే క్రీడా మైదానాలు స్టేడియాలు స్విమ్మింగ్ పూల్స్ ఇండోర్ స్టేడియాలలో ప్రవేశించాలనడం ఇవన్నీ బాగా నైపుణ్యం కలిగిన పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన క్రీడాకారులకు తీవ్రమైన ఇబ్బంది కలిగించే అంశాలు కాదా అని ప్రశ్నించారు. పే అండ్ ప్లే రద్దు చేయాలన్నారు.క్రీడా మైదానాలు స్టేడియాలు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనే యువతి యువకులతో కలిసి ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వై.నగేష్



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

పార్టీ బలోపేతానికి కలిసి పని చేద్దాం

- భూమా బ్రహ్మానంద రెడ్డికి పార్టీ సముచిత స్థానం

- నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల నియోజకవర్గ టిడిపి నాయకులు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, మండల కన్వీనర్లు, భూమా బ్రహ్మానంద రెడ్డి అనుచరులు,ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. భూమా వర్గంకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అపోహలకు పోదని అధైర్య పడవద్దని , పార్టీ అధిష్టానం భూమాకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని మీ అభిప్రాయాలు ను అధినేత చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెలుతానని ఆయన హామీ ఇచ్చారు.

ఎల్ఈడి బల్బుల ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మేజర్ పంచాయతీలో ఎల్ఈడి బల్బుల ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ బైరి విజయలక్ష్మి, వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రుద్రవరంలోని పలు వీధుల్లో వెలగని ఎల్ఈడి బల్బులను తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే రెడ్డిపల్లి గ్రామంలో కొత్త ఎల్ఈడి బల్బుల తో పాటు చెడిపోయిన పాత బల్బుల స్థానంలో కొత్త ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 100కు పైగా కొత్త ఎల్ఈడి ఎల్ఇడి బల్బు లను ఏర్పాటు చేశామన్నారు. దీంతో వీధుల్లో చీకటి తొలగి వెలుగుల సంతరించుకున్నాయి.



రెడ్డిపల్లి గ్రామంలో కొత్త ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేస్తున్న వైసీపీ నాయకుడు బైరి బ్రహ్మం



మాట్లాడుతున్న ఎంపీడీవో

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ: గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఉయ్యాలవాడ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల పరిధిలోని గహనిర్మాణాలపై వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ సిబ్బంది గృహ నిర్మాణాలను లబ్ధిదారులతో త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈ నరసింహా రావు మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండల పరిధిలో కుడా కింద 747, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ గృహాలు 521 మొత్తం 1268 గృహ నిర్మాణాల పనులు జరుగుతున్నాయన్నారు. హౌసింగ్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మెగా కంప్లీషన్ డ్రైవ్ కింద 2024 జనవరి నెల ఆఖరుకు నూట మూడు గృహ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గృహాలు నిర్మించు కుంటున్న లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో మంజూరవుతున్నాయన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

ప్రజాశక్తి - పగిడ్యాల

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 2, 3వ తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందని తహశీల్దార్ భారతి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రా లలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన నూతనంగా ఓటర్ నమోదు చేసుకునేవారు పుట్టినరోజు ధ్రువీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్ లో తీసుకొని ఫారం 6 లో నమోద చేసుకోవాలన్నారు. కొత్తగా పెళ్లయిన మహిళలు భర్త ఆధార్ కార్డు రేషన్ కార్డు లతో ఫారం 6లో నమోదు చేసుకోవాలన్నారు. ఓటరును తొలగించాలన్న మరణించిన వారి తొలగించాలన్న ఫారం 7 ఉపయోగించాలన్నారు. ఓటరు మార్పులు చేతులు చేయాలంటే ఫారం 8 తీసుకొని నమోదు చేయాలన్నారు. ఆయా గ్రామా లలోని పోలింగ్ బూతుల సమీపాన రెండు రోజులపాటు బిఎల్ ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ అవసరమైన ఫారాలు బిఎల్ ఓలు వద్ద ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - మహానంది

రైతులు రబీలో వేసిన పంటలకు రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రబీలో వేసిన పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభమయిందని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు వేసిన ప్రతి పంటను పొలము దగ్గరకు వెళ్లి, ఎటువంటి తప్పులు లేకుండా ఈ పంటలో నమోదు చేయాలని సూచించారు. రైతు సోదరులు ఎటువంటి పరిస్థితులలో వరి నార్లు వేసుకోవద్దని తెలియజేశారు. విఎఎ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వాహన డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

సౌత్, వెస్ట్ జోన్ రాష్ట్రాల అధ్యక్షుడు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ వాహన డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సౌత్ వేస్ట్ జోన్ రాష్ట్రాల అధ్యక్షుడు వై నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పంజాబ్ లోని వాఘా జిల్లాలో ఆల్ ఇండియా ప్రభుత్వ వాహన డ్రైవర్ల అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సౌత్ వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అద్దె వాహనాలు రద్దు చేసి, వాటి స్థానంలో ప్రభుత్వం వాహనాలు కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వ డ్రైవర్లను వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 28, 29 తేదీలలో ఢిల్లీలో ధర్నా నిర్వహించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

ఓటర్ నమోదులో ఉన్న తప్పులను సరి చేసుకోండి : తహశీల్దార్

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఓటర్ లిస్ట్ జాబితాలో తప్పులను ఫారం 8 ద్వారా సరి చేసుకోవాలని తహశీల్దార్ నాగభూషణం ఓటర్లకు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కొత్తగా ఓటర్ నమోదు చేసుకున్న వారికి ఫారం 6 ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈనెల 2,3 తేదీలలో బిఎఒలు పోలింగ్ బూతులు వద్ద అందుబాటులో ఉంటారని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరణించిన వారి పేర్లు ఓటర్ జాబితాలో తొలగించాలని అన్నారు.

హాస్పిటల్‌లో పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని 49వ వార్డ్ కార్పొరేటర్ సోంపల్లి కృష్ణ కాంత్ రెడ్డి 126వ సచివాలయాల పరిధిలోని ప్రకాష్ నగర్ కు చెందిన దేవన్న అనారోగ్యంతో కర్నూలు జనరల్ హాస్పిటల్ లో చేరగా పెన్షన్ ఎటువంటి పరిస్థితుల్లోనూ 1వ తేదీ ఉదయమే ఇవ్వాలని స్వయంగా వాలంటీర్ వేంకటేశ్వరమ్మను తీసుకుని వెళ్లి హాస్పిటల్‌లో పెన్షన్ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే సుడిగాలి

ముందుగా గుండ్రవులలో చేపపిల్లల విడుదల

ముడుమాలలో చేపట్టిన పలు కార్యక్రమాలు

ప్రజాశక్తి సి బెళగల్: ఎమ్మెల్యే సుధాకర్ శుక్రవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండల ప్రత్యేక అధికారి శ్యామల, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఇఒఆర్‌డి సందీప్, తహసీల్దార్ శేషఫణి,తదితరుల సమక్షంలో గుండ్రేవుల వద్ద నదిలో కోటి అరవై లక్షల చేపపిల్లలను వదిలారు. బోటు ఎక్కి నదిలో అధికారుల, సిబ్బంది సమక్షంలో సందడి చేశారు. ముడుమాలలో మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్న మళ్ళీ సిఎం ఎందుకు కాకూడదు, జెండావిష్కరణ పలు కార్యక్రమాలు చేపట్టి వైసిపిలో దళారీ వ్యవస్థకు తావులేదన్నారు. ఇంతలో ఏటి గడ్డకు రోడ్లు లేవని, అంబులెన్సు సౌకర్యం అసలే లేదని కోట్లు కుమ్మరించి అభివృద్ధి చేస్తున్నామన్న మాట మీ ప్రగల్బాలకు తప్ప ప్రజలకు కాదని పలువురు ప్రజలు ఆందోళనలు చేశారు. ఎమ్మెల్యే స్పందించి దృష్టి సారిస్తామన్నారు.



స్వచ్ఛ ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి క్లెయిమ్‌లు క్లియర్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్‌లో ఉన్న ఫారంలు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదుల పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఈలు, డిఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితాపై మీడియాలో వచ్చిన అంశాలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8 దరఖాస్తులు 15, 610 పెండింగ్‌లో వున్నాయని, స్వీకరించిన క్లెయిమ్ లన్నింటిని నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారులు, తాసిల్దారులకు తగు ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఇప్పటికే 173 మంది సెక్టోరల్, పోలీసు అధికారులను నియమించామన్నారు. నియోజకవర్గాల వారిగా వలసరబుల్ మ్యాపింగ్ చేసిన జాబితాలను పోలీస్ అధికారుల నుండి తెప్పించుకున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్‌కు చర్యలు తీసుకుని టపాల్ కమిషనర్‌కు నివేదించారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలోని 29వ పోలింగ్ కేంద్రంలో ఒకే ఇంటి నెంబర్‌లో 73 మంది ఓట్లు ఉన్న కారణంగా సంబంధిత బిఎల్ఓ సరైన విచారణ జరుపకపోవడం, నిధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడంపై సంబంధిత బిఎల్ఓను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో వంద శాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పనిలో నిమగ్నం కావాలని పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డిఆర్ఓ

ఇద్దరు తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు
- బిఎల్ఓ సస్పెండ్

ఓటర్ల జాబితాలో సవరణలు, నమోదుకు సంబంధించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు తాసిల్దార్లకు షో కాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల, డోర్నిపాడు మండలాల్లో ఒకే ఇంట్లో 10 ఓట్లకు మించి ఉన్న కుటుంబాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తొలగింపుకు తగు చర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ వహించిన సంబంధిత నంద్యాల మండల తాసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, డోర్నిపాడు మండల తాసిల్దార్ జయప్రసాద్ లకు సంజాయిషీ కోర్తు షోకాజ్ నోటీసులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 29వ పోలింగ్ బిఎల్ఓ పెద్ద నాగమల్లేష్ ఒకే ఇంటి నెంబర్ లో 73 మంది ఓట్లు ఉన్న కారణంగా సంబంధిత బిఎల్ఓ సరైన విచారణ జరుపకుండా నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



ఎంపికి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వండి

- ఎంపీ పోచాకు సిఐటియు వినతి

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 8వ తేదీ నుండి జరిగే నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డికి శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రంను సిఐటియు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి వెంకటలింగం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యం.నిర్మలమ్మ, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, నాయకురాలు నీలిమ, రాధాకృష్ణ వేణి, పద్మావతిలు ఎంపీని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదని, అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని,తెలంగాణా కంటే రూ.1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేరలేదన్నారు. అంగన్వాడీలు దశలవారీగా అనేక ఆందోళనలు చేసిన ఫలితంగా అధికారులతో చర్చలు జరిగిన సమస్యలు పరిష్కారం కాలేదని, ఈ నేపథ్యంలో తమ డిమాండ్స్ పరిష్కారం కోసం ఈనెల 8 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్ వాడీ యూనియన్ నిర్ణయించాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం జరిగే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

అవగాహనతో ఎయిడ్స్ కట్టడి



దుస్తులు, మందులు, పండ్లు పంపిణీ చేసిన ఐఎంఎ మహిళ వైద్య విభాగం

ప్రజాశక్తి - నంద్యాల

ఎయిడ్స్ గురించి ఎన్నో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తే ఎంతోవరకు ఎయిడ్స్‌ని కట్టడి చేయవచ్చునని వక్తలు పేర్కొన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం శుక్రవారం నాడు స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి, ఆహార పదార్థాలు, మందులు, దుస్తులు పంపిణీ చేశారు. ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు, ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, కార్యదర్శి డాక్టర్ సరిత ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐఎంఏ మహిళా విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా సహకారం అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. డాక్టర్ వసుధ, నంద్యాల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన మాట్లాడుతూ వైద్య మహిళా విభాగం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను తరచు అవసరం ఉన్న చోట నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ నర్మదా,అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల విభాగ అధ్యక్షురాలు డాక్టర్ హరిత, వైద్యులు పాల్గొన్నారు. **స్థానిక శ్రీ రామకష్ణ డిగ్రీ కళాశాల నందు..** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మానికి అతిథులుగా కళాశాల చైర్మన్ జి రామకష్ణ రెడ్డి ,ఎ.డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రియ, ఎస్టేట్ డైరెక్టర్ ప్రగతి విచ్చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అధినేత ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము చేస్తున్న సహాయ కార్యాల గురించి చెప్పారు. ఎయిడ్స్ గురించి ఎన్నో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తే ఎంతోవరకు ఎయిడ్స్‌ని కట్టడి చేయవచ్చు అని చెప్పారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇఎన్‌టి డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధు ప్రీతి మాట్లాడుతూ హెచ్ఐవి రోగులను చులకనగా, అంటరాని వాళ్ళలా చూడరాదని చెప్పారు. హెచ్ఐవి ఒకరి నుండి ఇంకొకరికి ఎలా ప్రభావితం చేస్తుందో తెలియజేశారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎయిడ్స్ బారిన పడ్డ 30 మంది రోగుల పోశకాల కొరకై సహకరిస్తుందని అన్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి, ప్రగతి రెడ్డి అతిథులను సన్మానించారు. **లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో** వాలంటరీ హెల్త్ సర్వీసెస్ సొసైటీ నిర్వహణలో స్థానిక ఏ.ఆర్. టీ సెంటర్లో హెచ్ఐవి బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, హెచ్ఐవి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వి. సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు, సొసైటీ నిర్వాహకులు అంజనమ్మ, సుబ్బయ్య, ఎ ఆర్ టి సెంటర్ నిర్వాహ కులు చిన్న స్వామి రంగస్వామి రాముడు, లయన్స్ క్లబ్ సభ్యులు ఇమ్మడి రామకృష్ణుడు తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **రాఘవేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో** పరివర్తన లైఫ్ సెంటర్లో డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి హెచ్ఐవి ఉన్న పిల్లలకు, పెద్దలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రోటీన్ ఫుడ్ కిడ్స్ పంపిణీ

నంద్యాల కలెక్టరేట్ : మంచి ఆహారపు అలవాట్లు, ద్వారా ఎయిడ్స్‌ను నియంత్రించవచ్చని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల అన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణ శివారులోని ఎస్ ఆర్‌బిసి కాలనీలో గల పరివర్తన సెంటర్ నందు 100 మంది హెచ్ఐవి బాధితులకు దాతల సహకారంతో ప్రోటీన్ ఫుడ్ కిడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాష, మండల చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజు నాయక్, డాక్టర్ శశికళ రెడ్డి, గుండం నాగేశ్వరెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పరివర్తన సెంటర్‌ను నడుపుతున్న స్వర్ణ అబ్రహం దంపతులను అభినందించారు. రెడ్ క్రాస్ ప్రోటీన్ ఫుడ్ కిడ్స్‌కు మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు సహకరించారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీని నిర్వహించి ఎయిడ్స్ పై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సుకు ప్రిన్సిపాల్ డాక్టర్. పి. హుస్సేన్ బాష అధ్యక్షత వహించి మాట్లాడారు. వైస్.ప్రిన్సిపాల్ డాక్టర్. బుచ్చయ్య మాట్లాడుతూ ఎయిడ్స్‌కు మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. అనంతరం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్. కె. రాజన్న మాట్లాడారు. చివరగా రంగోలి, డి బెట్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ సురవరం మహేశ్వర్ రెడ్డి అధ్యాపకులు నిర్మల,పద్మ, బాలు, డాక్టర్. శివనాగి రెడ్డి, పూర్ణేశ్వర్ రెడ్డి, శష్మ,షాహిదా, కళ్యాణి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్లోని గాంధీ విగ్రహం వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు దీపానాగవేణి, విజయేంద్రవర్మ, మహమ్మద్ బేగ్‌లు ఎయిడ్స్ నిర్మూలణ ప్రతిజ్ఞను చేయించారు. **రుద్రవరం :** చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రుద్రవరంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. **మిగతా 6వ పేజీలో...**

ఒపిఎస్‌ను అమలు చేయాల్సిందే : యుటిఎఫ్



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకటసుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

ఒపిఎస్‌ను రద్దు చేయాల్సిందేనని యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని పాతపేట,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు డోన్ మండల శాఖ యుటీఎఫ్ గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, యుటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బాబు,జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి కాకముందే సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి,మాట తప్పారని, ఖచ్చితంగా రద్దు చేయాల్సిందే అని నినదించారు. అనేక రకాలైన యాప్ లతో ఉపాధ్యాయులను వేదిస్తున్నారని వాపోయారు. పెండింగ్‌లోని డి.ఏ.లను ప్రకటించాలని, 12వ పిఆర్సీని వెంటనే అమలు చేయాలని, ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సంజీవరెడ్డి, అధ్యక్షులుగా బివై సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శిగా గోపాల్,సహ అధ్యక్షులుగా మనోహర్, మహిళా సహ అధ్యక్షులుగా శంషాద్ బేగం,ఆర్థిక కార్యదర్శిగా సుమన్‌తో పాటు మండల కార్యదర్శులు,జిల్లా కౌన్సిలర్స్ ఎన్నిక య్యారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకరయ్య,కేశవరెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి, సుబ్బారాయుడు, బాల రంగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్,రహీం, సుదర్శన్,శివ శంకరయ్య, నరసింహా రెడ్డి, బొజ్జన్న, లతీఫ్,చంద్ర మోహన్, సురేష్,సుంకన్న ,జగన్నాథ్ రెడ్డి, రామకృష్ణ, కంబగిరి,ఇంతియాజ్, సంజీవ రాయుడు, జయరాముడు, రియాజ్, సాలయ్య, కలాం, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఫోటో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడి

పెస్టిసైడ్స్ వాడకం తగ్గించాలి : ఏడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు తమ పొలాలకు క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించాలని ఆత్మకూరు ఏడి ఆంజనేయ తెలిపారు. శుక్రవారం మండలంలోని నందికుంట గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలో పొలం బడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న రైతులు ఎక్కువ శాతం క్రిమిసంహారక మందులు వాడడం తగ్గించాలి అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడమే ఈ పొలంబడి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రానున్న 3 రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట కోతలు జరిపిన రైతులు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు శివకృష్ణ నాయక్, శేషు, ఎంపీఈఓలు ఉమా మహేశ్వరి, పల్లవి, గ్రామ నాయకులు నారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



టీడీపీ నాయకులను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ కార్యకర్తలు

వైసిపి పోతేనే రాష్ట్రానికి భవిష్యత్తు : టిడిపి

ప్రజాశక్తి - విలేకరులు

ప్యాపిలి : చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని డోన్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వై నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ కాలనీలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారూ వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపో యిందని, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు నిత్యకృత్యమై పోయాయన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు హామీ పత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వ వైఫ ల్యాలను వివరించారు. రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్నారు. ఈ స్థాయిలో ప్రభుత్వ ఆస్తులు ఎవరైనా తాకట్టు పెట్టారా ఇన్ని అప్పులు చేసే ముఖ్యమంత్రి సమర్థుడా అని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడుకు గెలిపించుకోవాలన్నారు. కాటమయ్య, మురళీకృష్ణ గౌడ్, రాఘవేంద్ర,గడ్డం అంకిరెడ్డివెంకటేశ్వర రెడ్డి,,రామసుబ్బయ్య, రామ్మోహన్ యాదవ్, చిన్న సుంకయ్య, సుదర్శన్,నాగేంద్ర,కొంగనపల్లె మధు,మౌలాలి రెడ్డి,కోదండ రామయ్య,సుధాకర్ గుప్తా,ధనం మధు,బ్యాంకు శీను,రామాంజినేయులు, ప్రతాఫ్,శివకిసూర్, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 6వ వార్డులో వార్డు ఇంచార్జ్ పల్లె వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ఇంటింటికి తిరిగి ష్యూరిటీ బాండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప వైసీపీ పాలనలో ఒక్కశాతం పనులు ముందుకు సాగలేదన్నారు. చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** గని యజమానులను, గని కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోనిబెలుం సింగవరం, నందిపాడు గ్రామాలలో నిర్వహిం చిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డికి, హైవి పక్కిరెడ్డి, విఆర్ లక్ష్మి రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డిలకు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు బీసీ వివరించారు. ఈ సందర్భంగా బెలుం సింగవరం గ్రామ పంచాయతీలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 110 లక్షలతో అభివృద్ధి చేసినట్టు వివరించారు. సింగవరం గ్రామంలో నాగేశ్వర రెడ్డి,శంకరరెడ్డి రామమోహన్ వెంకటేశ్వర రెడ్డి,పక్కీర,విశ్వనాథం నందిపాడు గ్రామంలో పాల్గొన్న నందిపాడు ఎంపీటీసీ పుష్ప రాణి కోటపాడు శివరామిరెడ్డి శంకర్ రెడ్డి,లోక్ నాథరెడ్డి నాగేశ్వరరావు,నట రాజేస్వర రెడ్డి రాజా ఆంధ్రి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా పట్టణంలోని కరీంబాగ్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీసీ ఇందిరా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బిసి ఇందిరా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మిట్టపల్లి సర్పంచ్ తులసి రెడ్డి, టిడిపి నాయకులు నుసి విష్ణువర్ధన్ రెడ్డి, హమ్మద్ హుస్సేన్, **మిగతా 6వ పేజీలో...**



ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే , చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

ముస్లింల సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే కాటసాని, చల్లా

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని మసీదులో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ముస్లింల ఆహ్వానం మేరకు బనగాన పల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, వైసీపీ నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలు కలిసి మసీదులోకి వెళ్లి ముస్లింల మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డిల సహకారంతో ముస్లింల మసీదు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై చంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ భాస్కర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ అధ్యక్షుడు పువ్వాడ భాస్కర్‌కు రాష్ట్ర అటవీశాఖ హనర రి వైల్డ్ లైఫ్ వార్డెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనితో శుక్రవారం నాడు పట్టణంలోని ఆర్యవైశ్యులు భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా పలువురు మాట్లాడుతూ పువ్వాడి భాస్కర్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం వివిధ హోదాలో పని చేశారని, ప్రస్తుతం ఆయన సతీమణి పువ్వాడి దివ్య ఆత్మకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఉన్నారని పువ్వాడ భాస్కర్ ప్రజలకు మరింత సేవలు చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖలో నామినేట్ పోస్ట్ ఇవ్వడం జరిగిందని కొనియాడారు.

రబీలో వరి సాగు వద్దు : ఎఒ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని కేసి కెనాల్, తెలుగు గంగా ప్రాజెక్టుల ద్వారా రైతులు రబీ సీజన్‌లో వరి పంటను సాగు చేయరాదని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. శుక్రవారం గ్రామ వ్యవసాయ సలహా మండలి ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జల వనరుల శాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నారు మల్లు సాగు చేయరాదని రైతు సోదరులకు విజ్ఞప్తి చేశాకె, ఈనెల 4, 5 తేదీల్లో తుఫాన్ ప్రభావం వల్ల వర్షాలు పడే అవకాశం ఉందని రైతు సోదరులు మిరప, వరి కోత దశలో తగున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



జెండాను ఎగురవేస్తున్న వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు : వైసిపి

ప్రజాశక్తి - పాములపాడు

పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని మండల వైసీపీ అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పాములపాడు మండలంలోని వానాల, వేంపేంట గ్రామాలలో జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జెండాను గ్రామంలో ఆవిష్కరించి ఇళ్ల పైన వైసిపి జండాలను కట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి పథకాలు చేరుతున్నాయని సచివాలయ ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను ఇంటికేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలు జగనన్నకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ టి నాగరాజు, వాడాల ఎంపిటిసి గడ్డం సరస్వతమ్మ, వేంపెంట ఎంపిటిసి బి నాగలక్ష్మమ్మ, మద్దూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, చెలిమిల్ల ఎంపీటీసీ సురేష్, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, సొసైటీ డైరెక్టర్ గోపాల్, వైసిపి మండల నాయకులు చౌడయ్య, ఎల్వి.రమణారెడ్డి, జబ్బార్, మహానంది రెడ్డి, చలమారెడ్డి, శివ, పుల్లారెడ్డి, బాలు నాయక్, పుల్లయ్య, హుస్సేన్, చరణ్, కమలాకర్, ఓబన్న గౌడ్, మున్నా, యేసు రత్నం శేఖర్ పాల్గొన్నారు. **డోన్ :** ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్సిపి ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని పాతపేట 5వ సచివాలయం పరిధిలోని 7,8 వార్డులలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరై మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఒకరు చెబితే వచ్చే పథకాలను ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్‌లు కొ్రటికే.హరికిషన్, జాకీర్ హుస్సేన్,పట్టణ జేసీఎస్ కన్వీనర్ కురుకుంద హరి,కౌన్సిలర్ మౌలాబీ,సచివాలయ కన్వీనర్ వైఎస్ఆర్ రఫీ,శేఖర్ రెడ్డి, గృహ సారథులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు మున్సిపాలిటీ 6 వ సచివాలయం పరిధిలోని 8, 20, 28 వార్డుల్లో 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని కౌన్సిలర్లు షేక్ కరిష్మా, హమీద్, రాధిక గార్ల అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్శపోగు ప్రశాంతి, మున్సిపల్ కమిషనర్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిని వివరించే బోర్డు, వైసిపి జెండాను ఆవిష్కరించి, అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు లాలు, రావూఫ్, దేశెట్టి సుమలత, పట్టణ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : డిప్యూటి డిఇఒ

ప్రజాశక్తి - ఆత్మకూరు

విద్యలను ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నంద్యాల డిప్యూటీ డిఈవో మహమ్మద్ బేగ్ అన్నారు. శుక్రవారం నాడు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు చెందిన వందలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు తల్లిదండ్రులు పనిలో ఉండాలి విద్యార్థులు పాఠశాలలో ఉండాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గౌడ్ సెంటర్‌లో జరిగిన మానవహారం కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో మహమ్మద్, ఎంపీడీవో మోహన్ కుమార్, ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రావు, ఎంఈఓ జానకిరామ్ సురేషులు, వివిధ పాఠశాల హెచ్ఎంలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని తల్లిదండ్రుల విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.



గిరిజనులతో కలిసి బోరును పరిశీలిస్తున్న నరసింహ నాయక్

బోరుకు మరమ్మత్తులు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం చెంచుగూడెం బోరు చెడిపోయి రెండు నెలలు అవుతున్న స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని, వెంటనే మరమ్మతులు చేయించాలని సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్ కోరారు. శుక్రవారం ఆయన గిరిజన గూడెం సందర్శించిన సందర్భంగా చెడిపోయిన బోరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజల పట్ల ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఇంత నిర్లక్ష్యం తగదన్నారు. తక్షణమే ఐటీడీఏ పీవో మండల అధికారి ఎంపీడీవో బోరు రిపేరు చేయించి చెంచు గిరిజనులకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న, రాజమ్మ, లింగమ్మ, నాగమ్మ, నాగరాజు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

గువ్వలకుంట్లకు బస్సు నడపాలి : ఎంపిటిసి

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ సభ్యురాలు సోమల స్రవంతి కోరారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గువ్వలకుంట్ల గ్రామం నుంచి మండల కేంద్రానికి ఆత్మకూరు పట్టణానికి వెళ్లి చదువుకొనే విద్యార్థులు ఉన్నారని, ఉదయం పాఠశాలలు, కళాశాల సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ పోవాల్సి వస్తోందన్నారు. మండల అధికారులకు సర్వసభ్యసమావేశాలలో మొరపెట్టుకున్న, ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని గువ్వలకుంట్ల గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని కోరారు.

అన్నప్రసాద వితరణకు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాద వితరణకు గుంటూరు చెందిన అజయ్‌కుమార్ రూ. 1,01,116 విరాళంను శుక్రవారం నాడు సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్ కు అందజేశారు. దాతలకు శేషవస్త్రాలను ప్రసాదాలను అందజేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు.

జనసేన విస్తృతస్థాయి సమావేశంలో ఇరిగెల సోదరులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



సమావేశంలో ఇరిగెల సోదరులు

మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాం పుల్లారెడ్డి సోదరులు తరలి వెళ్లారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో ఇరిగెల సోదరులు భేటీ అయ్యారు. పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి స్వాములను మర్యాదపూర్వకంగా కలిశారు. తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, తాలూకా జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, జున్ను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం : ఎమ్మెల్యే



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గడివేముల

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడం జగనన్నతోనే సాధ్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని మంచాలకట్ట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గడపకు తిరిగి సంక్షేమ పథకాలు లబ్ది పొందారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి వచ్చేలా మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూసాని వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, గని ఉప సర్పంచ్ శివానందరెడ్డి, మండల అధ్యక్షులు నాగమద్దమ్మ, వైసిపి నాయకులు కత్తి శ్రీధర్, ఉండుట్ల రవీంద్రనాథ్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ శివరాం రెడ్డి, గని ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, ఆర్బీకే చైర్మన్ పుల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నంద్యాల వెంకటేశ్వర్లు, వైద్యాధికారి మద్దిలేటి, విద్యుత్ అధికారి ఖలీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు. **అవుకు:** అవుకు పట్టణంలోని సచివాలయం మూడు పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, వైసిపి నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, ఎంఈఓ శ్రీధర్ రావు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ఎలుగుబంటి సంచారం

- భయాందోళనలో గ్రామస్తులు, భక్తులు

ప్రజాశక్తి - మహానంది



మహానంది పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతంలో గత కొంతకాలంగా ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం గాజులపల్లె ఔట్‌పోస్ట్ సమీపంలోని యోగా ఆశ్రమం ప్రక్కన అరటి తోటలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు అక్కడి స్థానికులు,రైతులు ఎలుగుబంటిని గమనించి కేకలు, ఈలలు వేయడంతో సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎలుగు బంటి వెళ్లిపోయినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,ప్రజల ప్రాణం తీస్తే గాని స్పందించరా? పట్టుకునేందుకు చర్యలు తీసుకోరా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- మున్సిపల్ చైర్ పర్సన్ షేక్. మాబున్నీసా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పట్టణంలో ఎలాంటి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్. మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ ఎన్. రవి చంద్రారెడ్డిలు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప, గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు తిరుగుతున్నపుడు పలు సమస్యలు వారి దృష్టికి వచ్చాయని అందులో పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కరానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్త సేకరణ లోను వాటికీ సంబంధించిన యూజర్ చార్జీలు వసూలలో బలవంతం చేయ కుండా ప్రజలను ఎలాంటి ఇబ్బందులకు లోను చేయకుండా వారి ఇష్టపూర్వకంగా వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, ఎస్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

దళితుల స్మశానాన్ని అమ్మిన్న వారి పైన కేసు నమోదు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

దళితుల స్మశానాన్ని అమ్మిన కొన్న వారి పైన కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నాగేశ్వరావు, సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, పి పకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ, సి నాగన్న ఎస్‌ఎఫ్ఐ కుమార్, కాలనీవాసులు, మరి కొంతమందితో కలిసి కబ్జాకు గురైన స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిఎం పాలెంకు చెందిన దళితులు దాదాపు పదివేల కుటుంబాలు నందికొట్కూరు మున్సిపాలిటీలో నివాసం ఉన్నారని వారందరికీ దహన సంస్కారాల కోసం పగిడ్యాల రోడ్డులో ఉన్న సర్వేనెంబర్ 176/బిలో మూడు ఎకరాల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ కట్టుకోవడం జరిగిందని, దానిని నేడు కొంతమంది కాలనీకి చెందిన వ్యక్తులు అమ్ముకున్నారని అన్నారు. అమ్ముకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు, మున్సిపల్ చైర్మన్, అధికారులకు పోలీసు అధికారులకు తెలియజేసిన కాలయాపన చేస్తున్నారని దళితుల స్మశాన వాటికకు సమాధులను కబ్జా చేసుకుని ఇంటి కంచ ఏర్పాటు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని లేనిచో ఘర్షణ జరిగే అవకాశం ఉందని వారు తెలియజేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.



స్మశాన వాటికను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు : టిడిపి

5వ పేజీ తరువాయి...

మహబూబ్ బాషా, జాఫర్ హుస్సేన్, చాకలి పుల్లయ్య, చాకలి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,ప్రజలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపిస్తే చంద్రబాబు నాయుడు చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కళిముల్లా, రేడియం నూర్, నాగూర్ ఖాన్, జెట్టి వేణుగోపాల్, రమేష్ గౌడ్, అబ్దుల్లాపురం బాష, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మండలంలోని దామగట్ల గ్రామంలో ఎంపీటీసీ తిప్పారెడ్డి ఆధ్వరంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాండ్ర శివానందరెడ్డి మాట్లాడారు. వైసీపీ పరిపాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. అనంతరం దామ గట్లలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. జయ సూర్య, ముత్తు జావలి, దామ గట్ల ఎంపీటీసీ తిప్పారెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో మాజీమంత్రి భూమా అఖిలప్రియ పాల్గొని ఇంటింటికి తిరిగి గ్యారంటీ పత్రాల గురించి ప్రజలకు వివరించారు. అప్పనపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాల వారు వైసీపీని వీడి తన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో పార్టీ కండువాలు కప్పుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా పుల్లారెడ్డి ,ఎర్రం ప్రతాపరెడ్డి, ఎల్వి రంగనాయకులు శ్రీనివాసులు రాజశేఖర్ రెడ్డి,పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎండి ఫరూక్, టిడిపి నేతలు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిసి ఇందిర



మాట్లాడుతున్న మాండ్ర శివానంద రెడ్డి

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - వెలుగోడు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో వేలాది మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు అహర్నిశలు పనిచేస్తూ విద్యుత్ సంస్థకు ప్రజలకు నిత్యం సేవలందిస్తున్నటువంటి కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, వెలుగోడు మండల సిఐటియు అధ్యక్షులు నాగమోహన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే రామదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారము 10 సంవత్సరాలు పని చేసినటువంటి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న పిఆర్సి నిధులను వెంటనే ఇవ్వాలని, ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులు, కార్మికులకు తీవ్ర నష్టం చేస్తున్నాయని, భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలని వారు కోరారు.



యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఎన్ ప్రతాప్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నికల పరిశీలకులు కే సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్. ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు బి సుధాకర్, ఉపాధ్యక్షులు చల్లా కృష్ణయ్య, జే విజయ, ఆర్థిక కార్యదర్శిగా ఎం విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు ఎన్ సతీష్, కే గోపాల్, కే.యం. నాగరాజు, ఎం. నారాయణ నందవరం, బి లక్ష్మీదేవి, ఏసీ సన్నన్న, మండల కార్యదర్శులుగా మధు కిషోర్, సిఎల్ నరసయ్య, పూజారి శ్రీనివాసులు, ఎం పుష్పలత, ఎస్ సుధాకర్, రామకృష్ణ, బి.మదన గోపాల్, సి.పి.ఎస్ మండల కన్వీనర్ ఆర్. హుస్సేన్ బాష, మండల ఆడిట్ కన్వీనర్ వెంకటేశ్వర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, మెడికల్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, పాలూరు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - పగిడ్యాల

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఈఓ సుభాన్ అన్నారు. శుక్రవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు 12 మంది బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుభాన్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ స్తోమత లేక వారి క్రీడా ప్రతిభ మరుగున పడిపోయే అవకాశం ఉందన్నారు. క్రీడాలపై మక్కువ ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో విధంగా క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు ప్రోత్సాహాలని అందుకొని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాలో ప్రతిభ కనబరచాలని అన్నారు. 12 మంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పాలూరు వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాలూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని వారిలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి శాప్ చైర్మన్ అయినప్పటి నుంచి రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో వివిధ రకాల ఎన్నో క్రీడా పోటీలను నిర్వహించారన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నిర్వహించిన క్రీడా పోటీల్లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో ఎంతో మంది క్రీడాకారులు ప్రతిభ కనపరచారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సహకారంతోనే శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం రెండు ఇండోర్ స్టేడియాలు నిర్మించడం జరిగిందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అత్యధిక పేర్లు నమోదు చేసుకోవాలని క్రీడాల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి గ్రామాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం క్రీడా దుస్తుల దాత పాలూరు వెంకటేశ్వరుని ఉపాధ్యాయులు క్రీడాకారులు దుష్యాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ మియ్య, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, కోచ్ శివ, క్రీడా శ్రీ తోకల పితామరెడ్డి, సిఆర్పి మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల పట్టణంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానిక హరి మార్బుల్స్ పోలీస్ ఫ్యాక్టరీ సమీపంలో ఆటో డ్రైవర్ బండారు రంగస్వామి (53) రోడ్డు దాటుతుండగా బేతంచెర్లకు చెందిన లారీ ఢీకొంది. తీవ్ర గాయాలై రంగస్వామిని బేతంచెర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. బేతంచర్ల పోలీస్ వారు సమాచారం మేరకు మృతుడు రంగస్వామి గురువారం నాడు రాత్రి దాదాపు 8.30 గంటల మధ్యలో రోడ్డు దాటుతుండగా లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్ల ఆటో డ్రైవర్ రంగస్వామిని లారీ ఢీకొంది. మృతుడు బేతంచెర్ల దుర్గాపేట కాలనీవాసి. భార్య బండారు లక్ష్మీదేవి బేతంచెర్ల నగర పంచాయతీ నందు స్వీపర్‌గా పనిచేస్తోంది. వీరికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. బేతంచర్ల పోలీసు వారు లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సిసి రోడ్లను తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

ప్రజాశక్తి - రుద్రవరం



సిసి రోడ్డును తనిఖీ చేస్తున్న క్వాలిటీ అధికారులు

మండలంలోని చిలకలూరు, బి నాగిరెడ్డిపల్లె, రెడ్డిపల్లి గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లను క్వాలిటి కంట్రోల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్వాలిటీకంట్రోల్ ఎఇ, ఆయాజ్ మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా చిలకలూరుగ్రామంలో రూ 13. 50 లక్షల నిధులతో సిసి రోడ్డు, బి నాగిరెడ్డి పల్లెలో రూ 5 లక్షలు రెడ్డిపల్లెలో రూ 12. 50 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మించారన్నారు. వీటిని పరిశీలించి ఇసుక, కంకర, సిమెంట్, శాతాలను తెలుసుకోవడానికి సిసి రోడ్డు పరిశీలించి మెటీరియల్ సేకరించడం జరిగింద న్నారు. వీటిని ల్యాబ్‌కు పంపి పరిమాణాలను తెలుసుకోవడం జరుగుతుం దన్నారు. ఆయన వెంటపి ఆర్ ఏ ఈ వెంకటరాముడు వైసీపీ నాయకుడు బ్రహ్మం, ఇంజనీర్ అసిస్టెంట్లు ఉన్నారు.

సబ్ డివిజన్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్లోని ఐదు గ్రామాలలో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి సహకారంతో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఆయా గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణము, పైప్లైన్ పనులు పూర్తిచేసి కుళాయిల ద్వారా ప్రజలకు మంచినీటిని అందించేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా గ్రామాలలో పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఉయ్యాలవాడ మండలంలోని రూపనగుడి గ్రామానికి రూ.32.1 లక్షలు, పెద్దయమ్మనూరు గ్రామానికి 32.9 లక్షలు, ఉయ్యాలవాడ మండల కేంద్రంలో పనులకు 56.9 లక్షలు మంజూరయ్యాయన్నారు. అలాగే ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో పనులకు 47 లక్షల 30 వేలు, చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి గ్రామంలో పనులకు 37. 7 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ పనులను వచ్చే సంవత్సరం మార్చి నెల చివరి కల్లా పూర్తిచేసి ఆయా గ్రామ ప్రజలకు నీటి సమస్యను తీర్చి మంచినీటిని అందిస్తామన్నారు. ఇదిలా ఉండగా గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సబ్ డివిజన్ లోని ఏఈలను డి ఈ రమేష్ బాబు ఆదేశించారు.

చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రూ లక్ష రూపాయల చెక్కును పంపిణీ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గుర్రప్ప, సౌమ్య దంపతుల కూతురు హర్షితకు గుండెకు రంధ్రం పడడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వం లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పంపిణీ చేశారు. ఈనెల 30వ తేదీన అవుకు రెండవ టన్నల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గుర్రప్ప, సౌమ్య దంపతుల కూతురు హర్షితకు గుండెకు రంధ్రం ఏర్పడి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటుందని ,తమకు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించలేక పోతున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వినిపించుకోగా వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సహా యంను ప్రభుత్వం ద్వారా అందచేశారు. దీంతో ఆ చెక్కును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

అవగాహనతో ఎయిడ్స్ కట్టడి

(5వ పేజీ తరువాయి...) డాక్టర్ నవీన్, డాక్టర్ శివ మోహన్‌లు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, చైతన్య ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది శిరీష, అనిత రాణి,హెల్త్ సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మెరీబా స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ జుల్ఫికర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుండి గౌడ్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు రిబ్బన్ కట్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. గౌడ్ సెంటర్ కడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డా.ఆసియా మారుఫ్, ఖైర్లుటీ వైద్యాధికారి పవన్ కుమార్, డాక్టర్ ఫిర్ దోస్, సూపర్వైజర్లు రవికుమార్, హస్తానయ్య, సరోజమ్మ, రవణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, ఆత్మకూరు ఐ సి టి సి సిబ్బంది, ప్రసాద్, శివ,జబీబుల్లా, డిగ్రీ కాలేజీ అధ్యాపకులు దేవసాగర్, జూనియర్ కాలేజీ అధ్యాపకులు బ్రాహ్మయ్య ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు **మహానంది :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు భగవాన్ దాస్, శాంతి ప్రియ, ఎంపిహెచ్ఓ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహించారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీని మండల వైద్యాధికారి ఇమ్రాన్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సిహెచ్ఓ రమణమ్మ,సూపర్‌వైజర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యములో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై సాలేహ బేగం ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్, గ్రామ పంచాయతీ ఇఒ ఖలీల్ భాషా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణుడు, శ్రీనివాసరెడ్డి ,బాలయ్య, నాగేశ్వర్రెడ్డి, కిషోర్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి ,రామయ్య, వీరన్న, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత అధ్యక్షతన హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. వైద్యులు డా.జాకీ, ధనుంజయ పాల్గొని మాట్లాడారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.



ప్రోటీన్ ఫుడ్ కిట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ రెడ్డి



రుద్రవరం : ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు విద్యార్థులు

ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యం

- ఎపిజిబి

ప్రజాశక్తి - బేతంచర్ల

ఖాతాదారుల శ్రేయస్సు లక్ష్యంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలందిస్తుందని బ్యాంక్ మేనేజర్ రాజేష్ కశ్యప్, రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ అన్నారు. బేతంచర్ల కొత్త బస్టాండ్ సమీపంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నూతన కార్యాలయమును రీజినల్ మేనేజర్, నవీన్ కుమార్, బ్యాంకు చైర్మన్ రాజేష్ కశ్యప్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా రీజియన్ పరిధిలో ఖాతాదారుల కు వ్యవసాయం విద్యా, వ్యాపారం, నివాస గృహాల సంబంధం రుణాలు వాటిపై రూ. 6.50 కోట్ల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

పులిమద్దిలో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

పులి మద్ది గ్రామంలో ఆర్ఏఆర్‌యస్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరం నందు ఆర్ ఏ ఆర్ యస్, ఏ డి ఆర్, యన్.సి. వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పశువులకి మినరల్ మిక్సర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ భాస్కరరావు, పశు వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచి రఘురామిరెడ్డి, విఏఏ సురేష్ రెడ్డి పాలొన్నారు.

